BHARATH SAMACHAR DIGITAL

2, జనవరి 2026, శుక్రవారం

భారత్ సమాచార్

సమిష్టిగా అభివృద్ధి చేసుకుందాం: ఇనుగుర్తి జీపీ పాలకమండలి



భారత్ సమాచార్.నెట్, మహబూబాబాద్ జిల్లా: నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ ఆకాంక్షించారు. గురువారం నాడు సర్పంచ్ అధ్వర్యంలో ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, వార్డు సభ్యులు కలిసి స్థానిక అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై గంగారపు కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, వారిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు వేగంగా చేరవేయడంలోనూ, గ్రామ మౌలిక వసతుల కల్పనలోనూ అధికారులు, పాలకమండలి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar